# దుర్మార్గ మోడీ పాలనను పారదోలాలి

- 6 గ్యారంటీలను అమలు చేయాలి
- పట్టణ మహాసభలో జూలకంటి

**మిర్యాలగూడ నవంబర్ 7:–** ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయకంగా చైతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి.మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్లకు అప్ప చెబుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, అదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మూసి నదీ ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేతంకు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశు రాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ పాల్గొన్నారు.











# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

08 నవంబర్,2024 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల

# అమలు కోసం పోరాడాలి

- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 7:–** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల భవనంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు సపావత్ పాపా నాయక్ అధ్యక్షతన జరిగిన నల్గొండ జిల్లా గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్, లు హాజరయ్యారు. శ్రీరాంనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో హడావుడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖ మంత్రిని కూడా నియమించకపోవడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు గిరిజనుల పాలిటశాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో కోట్లాదిమంది గిరిజనులను అడవుల నుండి వెళ్లగొట్టి అంబానీ, ఆదానీలకు అటవీ సంపదను కట్టబెట్టేందుకు 2023 లో అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికిని ప్రమాదంలో పడేస్తుందన్నారు. సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.ఎర్రనాయక్, బి.నాగేశ్వరరావు, ఎం.రవి నాయక్, డి.శ్రీనునాయక్, సూర్యాపేట జిల్లా నాయకులు భూక్యా పాండునాయక్, ఎం బాలునాయక్ పాల్గొన్నారు. జిల్లా నూతన కమిటీకి అధ్యక్షులుగా బాణోత్ నాగేశ్వర్రావు, జిల్లా కార్యద్శిగా లావుడి ఎర్రనాయక్, గౌరవ అధ్యక్షులుగా సపావత్ పాపానాయక్. ఉపాధ్యక్షులుగా ఎం రవి నాయక్, ధీరావత్ శ్రీను నాయక్, రమావత్ హనుమంతునాయక్. సహాయ కార్యదర్శిలుగా మాలోత్ వినోద్నాయక్, దేశ్రాంనాయక్, జాటోత్ రవి నాయక్, 19 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మద్దతు ధర, బోనస్ పొందాలి



## మలేషియాలో డప్పు ప్రదర్శనకు అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ కు ఆహ్వానం



**గరిడేపల్లి–నవభూమి** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలు పురస్కరించుకొని మలేషియాలోని తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ నెల 8,9,10వ తేదీలలో సాంస్కృతిక కార్యకమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యకమానికి తెలంగాణ డప్పు గుండె చప్పుడు అయినా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ కు ఆహ్వానం అందింది. మలేషియాలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యకమాలలో భాగంగా డప్పు సతీష్ అమరవరపు డప్పు ప్రదర్శన నిర్వహించనున్నారు ఇందుకు గాను ప్రధాన భూమిక అయినా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ సారధ్యంలో పేరిని రాజ్ కుమార్, కంతి దిలీప్ లు బయలుదేరి వెళుతున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో మంచి, చెడు కార్యకమాలకు వేసే డప్పు దరువుకు నేడు అంతర్జాతీయ కీర్తిని తీసుకువస్తున్న జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ ను మనమందరం అభినందించాల్సిందే. అతనికి ఇంకా మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటూ, తెలంగాణ జానపద ప్రజా కళారూపాలు వర్ధిల్లాలని మనసారా దివిద్దాం.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా శెట్టి శివాజీ యాదవ్

### నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శెట్టి శివాజీ యాదవ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 07** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన శెట్టి శివాజీ యాదవ్ ను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేస్తున్నట్టు జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు సుక్క సత్యం యాదవ్ నియామక పత్రాన్ని అందించారు. సందర్భంగా శివాజీ మాట్లాడుతూ యాదవ కుల బలోపేతం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## పట్టణంలో భారాస శ్రేణుల సంబరాలు

**భువనగిరి–నవభూమి:** భువనగిరి పట్టణంలోని మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో మంజూరైన నూతన విద్యుత్ లైన్ల నిర్మాణ పనులను చేపట్టడంతో బారాస శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. శుక్రవారం పనులు ప్రారంభించడంతో పట్టణంలో టపాసులు కాల్చి మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సుమారు రూ.9 కోట్లతో నిర్మించిన టవర్స్ ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో ఆందోళన చేయాల్సి వచ్చిందని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్ తెలిపారు. ఆందోళన కారణంగా విద్యుత్ అధికారులు స్పందించి పనులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ భారాస పార్టీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

### నాణ్యమైన ధాన్యం ఐకెపి కేంద్రాలకు తీసుకొచ్చి

# మద్దతు ధర, బోనస్ పొందాలి





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మిర్యాలగూడ–నవభూమి, నవంబర్ 7:–** రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర, ప్రభుత్వ బోనస్ పొందాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామపంచాయతీ శివారులోని వైష్ణవి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ఆమె సందర్శించారు. అనంతరం విలేకరులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 82 సన్న రకం, 258 దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 7.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. 2.80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, 4.70 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం దాన్యం రానుందని ఆమె తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, అందుకు గాను 7 కోట్ల రూపాయల డబ్బును రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. రైతులు తొందరపడి ధాన్యాన్ని విక్రయించరాదని, ధాన్యాన్ని ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలతో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి, మద్దతు ధర బోనస్ పొందాలని ఆమె కోరారు. రైతులు తమ ధానాన్ని నిల్వ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 6 గోదాములను ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకొని మంచి ధర వచ్చినప్పుడే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు కూడ రైతులకు మద్దతు ధర ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఎస్కే.జావీద్, ఏడిఏ బి.దేవ్ సింగ్, ఎంఏవో సైదా నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, వైష్ణవి రైస్ మిల్ చైర్మన్ కర్నాటి లక్ష్మీనారాయణ, మిర్యాల మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి బాబి, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి: మద్దతు ధర

**గరిడేపల్లి–నవభూమి** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలని, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో మండల కమిటీ సమావేశం నందిపాటి మట్టయ్య అధ్యక్షా నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామనిచెప్పడంతో పాటు, సన్న వడ్లు పండించిన వారికి క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్నవడ్లు ఎక్కువగా సాగు చేశారన్నారు. వారికి బోనస్ 500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ శాతం లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారు కానీ 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతు భరోసా కిందఎకరానికి రూ.15వేలు ఇస్తామనిచెప్పి ప్రభుత్వం మాట తప్పిందని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. పత్తి రంగు మారిందని రైతులను మోసం చేస్తూ దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని మద్దతు ధర కల్పించాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలోసిపిఎం పార్టీ మండల కార్యదర్శిలు ఎస్ కే యాకూబ్ నగేష తుమ్మల సైదయ్య దోసపాటి భిక్షం యానాల సోమయ్య బోయిళ్ల అర్జున్ బొల్లిపల్లి శ్రీనివాస్ పటాన్ మై బలి వెంకయ్య పాల్గొన్నారు



# శుక్రవారం కల్లా వంద శాతం సర్వే స్టిక్కరింగ్ పూర్తి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 7:-** రాష్ట్ర ప్రభుత్వం పతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా నల్లగొండ జిల్లాలో ఇళ్ల గుర్తింపు, స్టిక్కరింగ్ పనులు శుక్రవారం కల్లా వంద శాతం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఐదో వార్డు వార్డు ఈదులగూడలో గురువారం సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాల్లో సుమారు 9,02,000 ఇళ్లున్నాయని సర్వే పకడ్బందీగా పారదర్శకంగా జాగ్రత్తగా చేస్తున్నారని ఆమె అన్నారు. గురువారం ఉదయం 11 కల్లా 27 శాతం, సాయంత్రం కల్లా సుమారు 68 శాతం పూర్తి స్టికరింగ్ పనులు పూర్తి అవుతాయని ఆమె తెలిపారు. ఈ నెల9 నుండి ఇంటింటి సర్వే మొదలవుతుందని 75 ప్రశ్నావళికి సరైన విధంగా సమాచారం ఇచ్చి ఎన్యుమెరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా సర్వే పరిశీలిస్తూ ఇంటింటికీ అతికించే స్టిక్కర్ లోని కాలంలో సమాచారం ఉండాలని తప్పులు దొర్లవద్దని పేర్కొన్నారు. ఇంటిలో ఎన్ని కుటుంబులుంటున్నాయని తెలుసుకున్నారా ఎన్యుమెరేటర్ బొందు పార్వతి ని అడగ్గా ఇంటి యజమాని అడిగి తెలుసుకున్నానన్నారు. సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అనంతరం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో సర్వేనుప్ పరిశీలించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎంఈఓ బాలునాయక్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఐలు సత్యనారాయణ, టీ. రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ బి. దేవ్ సింగ్, ఎంఎఓ సైదానాయక్, ఎంపిఓ ఎం.రమేష్ పాల్గొన్నారు.









# న్యాయ సలహా కేంద్రంతోనే రైతుల సమస్యలు పరిష్కారం

## జిల్లా డీఎల్ఎస్ఏ సెక్రటరీ జడ్జి శ్రీవాణి

### రైతులు సమస్యలు తెలుసుకుంటున్న కార్యదర్శి శ్రీవాణి



**పెన్‌పహాడ్ ప్రతినిధి నవంబర్ 07 ( నవభూమి )** పెన్ పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా డివిఎల్ఎస్ఎ సెక్రటరీ సివిల్ కోర్టు జడ్జి పి శ్రీవాణి తెలిపారు గురువారం స్థానిక రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన ముఖ ముఖీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రైతులు న్యాయ పరమైన సమస్యలు మండల పార లీగల్ వాలంటీర్స్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు వివిధ గ్రామాల్లో కొందరు రైతులు వారసత్వ భూములు మార్చుకోవడం కోసం ఫ్యామిలి మెంబర్ సర్తిప్లెఫికేట్ కోసం దరఖాస్తు చేస్తే రెవిన్యూ అధికారులు ఇవ్వడం లేదని ఆమె విన్నవించుకోగా సంబధిత శాఖ అధికారులతో మాట్లాడుతానని చెప్పారు రుణ మాఫీ విషయంలో బ్యాంక్ అధికారులు కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అమే దృష్టికి తీసుకురాగా ఏయే బ్యాంకులు ఇబ్బందులు పెడుతున్నారో తెలుసుకొని వారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి డప్పు మల్లయ్య,ఏవో అనిల్ కుమార్ ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి ,మురళీధర్ రెడ్డి,ఏ ఈ వో సంధ్య,పార లీగల్ వాలంటరీస్ వగ్గు సోమన్న, వగ్గు ప్రవీణ్, మీసాల నాగయ్య, వరకాల అంజయ్య, దాసరి మట్టయ్య, మధుసూదన్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# బాలలు తమ హక్కులను వినియోగించుకోవాలి

## న్యాయ విజ్ఞాన సదస్సులో డిఎల్ఎస్ఎస్ సెక్రటరీ జడ్జి పి. శ్రీవాణి

**పెన్‌పహడ్ నవంబర్ 7 (నవభూమి)** నేటి సమాజంలో బాలలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ పి. శ్రీవాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూర్యాపేట, పారా లీగల్ వాలంటీర్ ఒగ్గు సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు అనే అంశంపై రాజ్యాంగం ద్వారా లభించిన బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ని ప్రారంభించారని తెలిపారు. నేడు విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు వాటిలో ముఖ్యమైనది లైంగిక అదేవిధంగా మానసిక సమస్యలు ముఖ్యమైనవి వీటికి సంబంధించిన ఏ సమస్యలనైనా విద్యార్థులు ఈ అథారిటీ కి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి నేరుగా తెలియజేయవచ్చు అని అన్నారు. పై నెంబర్ కు తెలిపిన సమస్యలను తీర్చడానికి ఇష్టమైన ప్రయత్నం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల మధు సుధన్ రెడ్డి,కార్యదర్శి ఉప్పు మల్లయ్య, కోర్టు కార్యదర్శి కీత పద్మ,ఏం ఈ వో రవి, ఏవో అనిల్ కుమార్,పార లీగల్ వాలంటరీస్ వగ్గు సోమన్న, ప్రవీణ,అంజయ్య, నాగయ్య,ధర్మారెడ్డి, మట్టయ్యా, మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




# ఒకని ఆత్మహత్య

## మృతుడు బద్దం నరసింహ



**ముక్తాపూర్–నవభూమి:** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పురపాలక కేంద్ర పరిధిలోని ముక్తాపూర్ లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ముక్తాపూర్‌కు చెందిన బద్దం నరసింహ 34 టాక్టర్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుడు.ఇతనికి గత పది సంవత్సరాల క్రితం మండలంలోని ఇందిరాల గ్రామానికి చెందిన మేనమామ కూతురుతో వివాహమైంది .ఇతనికి సంతానం కాకపోవడంతో ఒక పాపను దత్తత తీసుకున్నారు.కాగా ఒక సంవత్సరం నుండి భార్యాభర్తల కిరువురికి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి ఈ నేపథ్యంలోనే భార్య తన అమ్మగారింటికి వెళ్లి కాపురానికి రానడంతో ఇటీవల పెద్ద మనుషుల పంచాయతీలో కాగితాలు రాసుకోవడంతో మనస్థాపానికి చెందిన నరసింహ మద్యానికి బానిసై నేపథ్యంలో బుధవారం రాత్రి మద్యం తాగిఇంటికి వచ్చిన నరసింహ గదిలో వెళ్లి క్రిమి సంహారకమందు తాగాడు .కాగా గురువారం ఉదయం తండ్రి బిక్షపతి తన కొడుకు 7 గంటలవుతున్న ఇంకా నిద్ర లేవడం లేదని తలుపు తట్టి ఎంత పిలిచినా పలకకపోయేసరికి చుట్టుపక్కల వారితో కలిసి డోర్లు బద్దలు కొట్టి తలుపు తెరిచి చూడగా కొనఊపిరితో నరసింహ కొట్టుమిట్టలాడుతున్నాడు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించడానికి ప్రయత్నించగా పరిస్థితి తీవ్రంగా ఉండడంతో హైదరాబాద్లో ఆసుపత్రికి తరలించే డాక్టర్ల పరీక్షించి నరసింహ అప్పటికే మృతి చెందారని తెలిపారు. వెంటనే తండ్రి బిక్షపతి పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రికి తరలించగా ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సర్వేకు ప్రజలు సంపూర్ణ సహకారమివ్వాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 7:-** సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయ, విద్య ఉపాధి కుల సర్వేకు ప్రజలు సంపూర్ణ సహకారమందించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కార్యాలయానికి స్టికర్ అంటించిన సందర్భంగా మున్సిపల్ పరిధిలో జరుగుతున్న సర్వే వివరాలను కమిషనర్ ఎండీ. యూసుఫ్ వివరించారు. ఈ సందర్భంగా సర్వేలో అన్ని కులాలు, మతాల వారు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరీ, సూపర్ వైజర్ ప్రవీణ్ కుమార్, జానిమియాలున్నారు.



